RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 303 పేజీలు - 05 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్

గురువారం 11 జూలై 2024

# ఆయిల్ రిఫైనరీ పెట్టుబడులపై ముందడుగు

## సీఎం చంద్రబాబు తో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ కంపెనీ ప్రతినిధుల భేటీ.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 10:

పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ అత్యుత్తమ గమ్యస్థానం అని సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులతో బుధవారం సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చించారు. రాష్ట్రంలో ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుపై బిపీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకుమార్, సంస్థ ప్రతినిధులతో చర్చించారు. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే దాదాపు రూ.60 వేల కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. చంద్రబాబు తన డిల్లీ పర్యటన సందర్భంలో కేంద్ర పెద్దలతో బీపీసీఎల్ పెట్టుబడులపై చర్చించారు. వాటికి కొనసాగింపుగా నేడు బిపీసీఎల్ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఆయిల్ రిఫైనరీ, పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు 4-5 వేల ఎకరాలు అవసరం ఉంటుందని కంపెనీ ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అససరమైన భూములు కేటాయిస్తామని...90 రోజుల్లో ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన పూర్తి ప్రణాళికతో రావాలని కంపెనీ ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు. అక్టోబర్ నాటికి ఫీజిబిలిటీ రిపోర్ట్ తో వస్తామని బిపీసీఎల్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం విన్ ఫాస్ట్ ప్రతినిధులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. విన్ ఫాస్ట్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వియత్నాంలో పెరున్న సంస్థ. ఈ సంస్థ సీఈవో పామ్ సాన్ చౌ తో పాటు సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం ఆ సంస్థ ప్రతినిధులకు వివరించారు. ఈవీ, బ్యాటరీ తయారీ ప్లాంట్ ను ఏపీలో నెలకొల్పాలని చంద్రబాబు వారిని కోరారు. ప్లాంట్ కు అవసరమైన భూమి, ఇతర మౌళిక సదుపాయాల కల్పనకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున అన్ని విధాలా సహకరిస్తామని...పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా కోరారు. అంతకు ముందు బిపీసీఎల్, విన్ ఫాస్ట్ సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి విందు ఇచ్చారు.

# ఆర్థిక సర్వేపై స్పందించే ధైర్యం జగన్‌కు ఉందా.?

## -యనమల రామకృష్ణుడు.



**-జగన్ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారని యనమల రామకృష్ణుడు మండిపడ్డారు.**

**-చరిత్రలో ఎన్నడూ లేనంతగా పంటల సాగు పాతాళానికి పడిపోయిందని మండిపడ్డారు.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 10:

ఆర్థిక సర్వేపై స్పందించే ధైర్యం వైఎస్ జగన్?కు ఉందా? అని తెలుగుదేశం సీనియర్ నేత యనమల రామకృష్ణుడు సవాల్ విసిరారు. ఐదేళ్ల జగన్ విధ్వంసకర పాలనలో అన్ని రంగాలు వెనక్కి వెళ్లాయని యనమల ధ్వజమెత్తారు. తెలుగుదేశం ప్రభుత్వం గుర్తించిన గ్రోత్ ఇంజిన్ లైన్ పోలవరం, నదుల అనుసంధానం, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం, విద్యుత్, పారిశ్రామిక రంగాలు తదితరాలను వైఎస్సార్?సీపీ ప్రభుత్వం విస్మరించిందని దుయ్యబట్టారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్ర ఆర్థిక వృద్ధి పూర్తిగా కుప్పకూలడాన్ని ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆర్థిక సర్వే 2022-23 వివరంగా తెలియజేస్తోందని అన్నారు.వందేళ్ల వ్యవసాయ చరిత్రలో ఎన్నడూ లేనంతగా పంటల సాగు పాతాళానికి పడిపోయిందని యనమల మండిపడ్డారు.

మిగతా 2లో

# ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు

## ప్రభుత్వ నిర్ణయంతో సర్వత్రా హర్షం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 10:

ఐదేళ్ల వైఎస్సార్?సీపీ పాలనలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పుస్తకాల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సీనియర్ల బుక్స్ సాయంతో నోట్స్ రాసుకుని మొదటి సంవత్సరం పరీక్షలు పూర్తి చేసుకున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు చేసి పీడీఎఫ్?లు జెరాక్స్‌లు తీసుకుంటున్నామని విద్యార్థులు వాపోయారు. ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఐదేళ్లలో విద్యాభివృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జగన్ హామీలు మాటలకే పరిమితమయ్యాయి. పేద విద్యార్థులకు అండగా నిలవాల్సిన గత వైఎస్సార్?సీపీ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులను గాలికి వదిలేసింది. విద్యార్థులకు చదువుకునేందుకు పుస్తకాలను అందించలేదు. విద్యార్థుల వద్ద పుస్తకాలు లేకపోవడంతో వారికి చదువు చెప్పేందుకు ఉపాధ్యాయులు ఇబ్బంది పడేవారు.

మిగతా 2లో

# అవినాష్ వల్లనే జగన్ కు ఈ పరిస్థితి వచ్చిందా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 10:

ఓటమి వైసీపీ ఇంటిగ్రిటీని దెబ్బతీసిందా? జగన్ పార్టీ ముక్కలుచెక్కలు కాబోతోందా? అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఔనన్న సమాధానమే వస్తోంది. వైసీపీ పూర్తిగా దివంగత వైఎస్సార్ లెగసీపైనే ఆధారపడి ఉంది.అంటే వైఎస్ కుటుంబ ఐక్యతే ఆ పార్టీకి బలం. అయితే ఇప్పుడు ఆ బలం వైసీపీకి లేదు. జగన్ తన ఐదేళ్ల పాలనతో చేతులారా వైసీపీ లెగసీని వదులుకున్నారు. కాదు కాదు దూరం చేసుకున్నారు.

అధికారంలోకి వచ్చిన తరువాత భవిష్యత్ లో పార్టీపై తన ఆధిపత్యానికి అడ్డువస్తారన్న అనుమానమో, మరోటో కానీ ముందు చెల్లి షర్మిలను, ఆ తరువాత తల్లి విజయమ్మనూ పార్టీకి దూరం చేశారు. వారంతట వారే పార్టీతో బంధాన్ని పుటుక్కున తెంచేసుకునేలా చేశారు. ఆ క్రమంలో చెల్లినీ, తల్లినీ కూడా అవమానించారు. దీంతో ముందు షర్మిల తెలంగాణకు వలస వెళ్లి తండ్రి వైఎస్ పేరుమీద ఆ రాష్ట్రంలో పార్టీ ఏర్పాటు చేసుకుని తన రాజకీయాలు తాను చేసుకుంటూ సాగుతుంటే అందుకు కూడా జగన్ పలు ఆటంకాలు కల్పించారు.షర్మిలకు ఎటువంటి సాయం అందకుండా మోకాలడ్డారు. ఈ క్రమంలో తల్లి షర్మిల కూడా వైసీపీతో అనుబంధాన్ని తెంచుకుని, ఆ పార్టీ గౌరవాధ్యక్షురాలి పదవితో సహా పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి కుమార్తె షర్మిల పంచన చేరారు. సొదరుడి వేధింపుల కారణంగా షర్మిల తెలంగాణలో తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసేసి, ఆ పార్టీ ఏపీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి సోదరుడికే సవాల్ విసిరారు. సరే షర్మిల ఫ్యాక్టర్ కూడా పని చేసింది.అంతకు మించి తన ప్రజావ్యతిరేక విధానాల కారణంగా జగన్ ను ఆయన పార్టీని ఏపీ ప్రజలు అధికారం నుంచి దించేశారు. దీంతో వైసీపీ మనుగడ ప్రశ్నార్థకమైంది. జగన్ ఒక్కడూ ఒక వైపు, వైఎస్ కుటుంబం మొత్తం మరో వైపు అన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. దీంతో వైసీపీలో ఉండేదెవరు?

మిగతా 2లో

# అంతర్జాతీయ ప్రమాణాలతో జూ పార్కుల అభివృద్ధి.!

-పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన

-అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి.

-కొత్త జూ పార్కుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించండి.

-జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయండి.

-కార్పొరేట్ సంస్థలను ఆకర్షించేందుకు ఉప ముఖ్యమంత్రితో తేనీటి సేవనం(టీ విత్ డిప్యూటీ సీఎం) కార్యక్రమం

2లో




# మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఇసుక కొండలు సీజ్.!

**-వైకాపా ప్రభుత్వ హయాంలో భారీగా నిల్వలు.**

**-కాలువ పనుల కోసమని నమ్మించే యత్నం.**

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 10:

అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం రెడ్డివారిపల్లి సమీపంలోని ఇసుక కొండలను కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు స్వాధీన పర్చుకున్నారు. పీటీఎం మండలం సంగమేశ్వరస్వామి ఆలయ సమీపంలోని పాపఘ్ని నదిలో తవ్వి, తంబళ్లపల్లెకు వెళ్లే మార్గంలో రెడ్డివారిపల్లి సమీపంలో రాశులుగా పోశారు. 2022లో అప్పట్లో మంత్రిగా పనిచేసిన పెద్దిరెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్నార్ కంపెనీ వాహనాలతో రాత్రింబవళ్లు తరలించి ఇక్కడ నిల్వ



చేశారు. అప్పట్లో నిత్యం 100 టిప్పర్ల ఇసుకను తరలించారు. వైఎస్సార్ జిల్లా గండికోట జలాశయం నీటిని పుంగనూరు బ్రాంచ్ కెనాల్కు తరలించేందుకు వైకాపా ప్రభుత్వ హయాంలో పనులు చేపట్టారు. గాలేరి-నగరి కాలువతో హంద్రీ-నీవా కాలువ అనుసంధానం కోసం పెద్దమండ్యం, తంబళ్లపల్లె, ములకలచెరువు మీదుగా పనులు ప్రారంభించారు. ఈ పనులు పేరుతో భారీగా ఇసుక పోగేశారు. ఈ పనులు కొన్ని నెలలుగా జరగడంలేదు. ఈ వ్యవహారం కలెక్టర్ చామకూరి శ్రీధర్ దృష్టికి వెళ్లడంతో వెంటనే సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గనులు, జలవనరులు, రెవెన్యూ శాఖలతో పాటు సెబ్ అధికారులు కలిసి ఇసుక డంప్లను జప్తు చేశారు. ఇక్కడ 27,472 క్యూబిక్ మీటర్ల ఇసుక నిల్వ చేసినట్లు కొలతలు వేసి నిర్ధారించారు.

# అవినాష్ వల్లనే జగన్ కు ఈ పరిస్థితి వచ్చిందా..?

*(మొదటి పేజీ తరువాయి)*

గోడ దూకేసేదెవరు అన్న అనుమానాలు పార్టీలోనే వ్యక్తం అవుతున్నాయి. నిన్నమొన్నటి దాకా జగన్ చూసి రమ్మంటే కాల్చి వచ్చినట్లు వ్యవహరించిన ఆ పార్టీ ఫైర్ బ్రాండ్ నేతలంతా సైలెంటైపోయారు. ఏ మాత్రం సందు చిక్కినా పార్టీ గోడదూకేయడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్ కు అత్యంత సన్నిహితులుగా పేరుపొందిన వారు కూడా బీజేపీతో టచ్ లోకి వెళ్లారని అంటున్నారు.

అలా వెళ్లిన వారిలో పార్టీ ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, గన్నవరం మాజీ ఎంపీ వల్లభనేని వంశీ వంటి వారు ఉన్నారని పార్టీ వర్గాల నుంచే గట్టిగా వినిపిస్తోంది. ఈ తరుణంలో ఇడుపులపాయలో జరిగిన వైఎస్ జయంతి వేడుకలు వైఎస్ కుటుంబంలో ముగ్గురూ మూడు దారులు అన్న చందంగా జరిగాయి. వైఎస్ కుటుంబంలో ముగ్గురూ మూడు దారులు అన్నట్లుగా ఆ కార్యక్రమం జరిగింది. ఇడుపుల పాయలో జరిగిన వైఎస్ జయంతి కార్యక్రమం సాక్షిగా జగన్ వైఖరిని గమనించిన వారు..కుటుంబంతో ఆయన సయోధ్య అసాధ్యమన్న అభిప్రాయానికి వచ్చేశారు. అంతే కాకుండా సొంత బాబాయ్ వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడైన అవినాష్ ను వెంటబెట్టుకుని ఆయన తిరగడంతో జగన్ వైఎస్ అభిమానులకూ దూరమయ్యారు. ఇక ఇప్పుడు ఇంత కాలం ఏ అవినాష్ కు అయితే తాను రక్షణ కవచంగా నిలబడ్డారో అదే అవినాష్ కూడా రివర్స్ అయ్యేలా జగన్ అడుగులు ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. అసెంబ్లీకి వెళ్లడానికి ఇసుమంతైనా ఆసక్తి చూపని జగన్ దృష్టి ఇప్పుడు లోక్ సభపై పడిందని అంటున్నారు. అక్రమాస్తుల కేసుల నుంచి ఏదో మేరకు రక్ష కావాలంటే లోక్ సభ సభ్యుడిగా ఉంటేనే సాధ్యమౌతుందని ఆయన భావనగా చెబుతున్నారు. అందుకే పులివెందుల అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేసి కడప లోక్ సభ సభ్యునిగా పోటీలో దిగాలని జగన్ భావిస్తున్నట్లు గట్టిగా వినిపిస్తోంది. ఇందుకోసం ఆయన అవినాష్ ను కడప లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేయాల్సిందిగా ఒత్తిడి తీసుకువచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. గతంలో కూడా వైఎస్ వివేకానందరెడ్డిపై ఇలాగే ఒత్తిడి తెచ్చి కడప లోక్ సభ సభ్యత్వానికి దూరం చేసిన సంగతి విదితమే.

అయితే ఇప్పుడు అవినాష్ అందుకు అంగీకరించే పరిస్థితి లేదని అంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కడప ఎంపీ సీటు తనకు రక్షణ కవచమని వైఎస్ అవినాష్ రెడ్డి బలంగా భావిస్తున్నారు. అయితే జగన్ ముఖ్యమంత్రి పీఠం చేజారడంతో అక్రమాస్తుల కేసుల్లో కేంద్రాన్ని మేనేజ్ చేసేందుకు పార్లమెంట్ కు వెళ్లడమొక్కటే మార్గమని జగన్ బలంగా విశ్వసిస్తున్నారు. దీంతో ఈ విషయంలో ఇరువురి మధ్యా విభేదాలు పొడసూపే అవకాశాలే ఎక్కువ ఉన్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. అదే జరిగితే..అంటే అవినాష్ కడప లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా చేయడానికి నిరాకరించి తమ్ముడుతమ్ముడే పేకాట పేకాటే అన్నట్లు రాజకీయం రాజకీయమే అంటే జగన్ పరిస్థితి ఏమిటన్న చర్చ ఇప్పుడు రాజకీయవర్గాలలో జోరుగా సాగుతోంది. మొత్తం మీద ఏ రకంగా చూసినా ఎక్కడా కూడా జగన్ మాట నెగ్గే పరిస్థితులు కనిపించడం లేదు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో జూ పార్కుల అభివృద్ధి.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 10:

రాష్ట్రంలో జంతు ప్రదర్శనశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, తిరుపతిల్లో ఉన్న జూ పార్కులకు ఎక్కువ మంది పర్యటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జూ పార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను శ్రీ పవన్ కళ్యాణ్ కి అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఛైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూ పార్కులు, పర్యావరణహిత పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృద్ధి చేయాలని, పర్యావరణహిత కార్యక్రమాలతో పర్యటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. జూ పార్కుల అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నిధులు సమకూర్చడం, అరుదైన ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవడం వంటి అంశాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పోరేట్లను భాగస్వాముల్ని చేయాలని, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో జూ పార్కులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవడం, అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవడం వంటి కార్యచరణలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శనశాలల అభివృద్ధిలో పాలుపంచుకొనేలా చేసేందుకు ఉపముఖ్యమంత్రితో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సీఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, జోన్ల వారిగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేద్దామని చెప్పారు. సమావేశంలో అటవీశాఖ పీసీసీఎఫ్ (హెచ్.ఒ.ఎఫ్.ఎఫ్.) చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ కె. కన్నబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శ్రీ శరవణన్, డాక్టర్ ఎన్.నాగేశ్వరరావు, కాంతనాథ రెడ్డి, శ్రీ సి.సెల్వం, శ్రీమతి మంగమ్మ, శ్రీమతి ఎన్.నాగరాణి, ఎస్వీ యూనివర్శిటీ వెటరినరీ డిపార్ట్మెంట్ డీన్ డాక్టర్ కె. వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయండ

ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలిని ప్రజలకు చేరువ చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మండలి అధికారులకు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా ప్రజలు కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలకు వెళ్ళి తమ సమస్యలు తెలియచేసేందుకు, ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రతి రోజు రెండు గంటల పాటు నిర్దేశిత సమయాన్ని ప్రకటించాలని ఆదేశాలు ఇచ్చారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమావేశమయ్యారు. మండలి ప్రధాన కార్యాలయంతోపాటు రీజినల్, జోనల్ కార్యాలయాల్లోనూ ప్రజలు తమ సమస్యలు తెలియచేసేందుకు సమయం కేటాయించాలన్నారు. మండలి వెబ్ సైట్లో రాష్ట్రంలో వాయు, జల, శబ్ద కాలుష్యాల వివరాలను ప్రజలకు అవగాహన కలిగించే విధంగా పొందుపరచాలని స్పష్టం చేశారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గం. నుంచి 5 గం. మధ్య ఫిర్యాదులు స్వీకరణ, సమస్యలు తెలుసుకొనేందుకు సమయం నిర్దేశిస్తామని మండలి సభ్య కార్యదర్శి బి.శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో మండలి అధికారులు ఎన్.వి.భాస్కర రావు, కె.శ్రీరామమూర్తి, శ్రీ పి.ప్రసాద రావు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు

## ప్రభుత్వ నిర్ణయంతో సర్వత్రా హర్షం.!

*(మొదటి పేజీ తరువాయి)*

ఇదంతా గతం ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కరంపై దృష్టి పెట్టింది. మంత్రి నారా లోకేశ్ ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు ఇస్తామని ప్రకటించారు. మంత్రి ప్రకటనతో ఇంటర్ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.మంత్రి లోకేశ్? ప్రకటనతో విద్యాశాఖ అధికారులు ఆయా కళాశాలల నుంచి నివేదికలు సేకరించారు. ఈ నెల 12న పుస్తకాలు సరఫరా చేసేందుకు అధికారులు ముమ్మర ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 472 జూనియర్ కళాశాలు ఉండగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 18 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వీటిల్లో ప్రథమ సంవత్సర విద్యార్థులు 2,102 మంది ఉండగా రెండవ సంవత్సరం విద్యార్థులు 1,974 మంది చదువుకుంటున్నారు. ఇంకా ప్రవేశాలు జరగుతున్న తరుణంలో రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి.విద్యార్థులకు పుస్తకాలు అందించాలని గత ప్రభుత్వంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆందోళనలు, నిరసనలు చేసినా పట్టించుకోలేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థి సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు. గత వైఎస్సార్?సీపీ ప్రభుత్వ తీరుతో ఇబ్బందులు పడిన విద్యార్థులు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చదువుకోవడానికి పుస్తకాలు ఇస్తే మంచి ఉత్తీర్ణత సాధిస్తామని విద్యార్థులు చెబుతున్నారు.

# ఆర్థిక సర్వేపై స్పందించే ధైర్యం జగన్‌కు ఉందా.?

***(మొదటి పేజీ తరువాయి)*** సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడ వల్ల రాష్ట్రంలో వ్యవసాయం తగ్గిపోయిందని అన్నారు.ఉత్పత్తుల లేక అప్పుల బాధతో ఎంతో మంది రైతులు ఆత్మాహత్యలు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి తప్పుడు విధానాలు, ఆక్వా విద్యుత్ రేట్ల పెంపు, అవినీతి వల్ల మత్స్య, ఆక్వా రంగాలు బలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న భయానక పరిస్థితుల వల్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు వెనుకడుగు వేశారని తెలిపారు. వైఎస్సార్?సీపీ నిర్వహణాలోపంతో ప్రభుత్వాసుపత్రులను నరక కూపాలుగా తయారుచేశారని విమర్శించారు.జగన్ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారని యమనల మండిపడ్డారు. విద్యుత్, విద్యా, పర్యాటక రంగాలను భ్రష్టుపట్టించారని దుయ్యబట్టారు. ఎన్నడూ లేని విధంగా మీడియా ఆంక్షలు విధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజనతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు 2014లో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించారని సంపద సృష్టిస్తూనే మెరుగైన సంక్షేమ పథకాలు అందించారని గుర్తు చేశారు.ఒక వైపు రాష్ట్ర రాజధానిని నిర్మిస్తూనే అన్ని రంగాల అభివృద్ధికి కృషి చేశారన్న యనమల దాని ఫలితంగా 8.98 స్థూల దేశీయోత్పత్తిని సాధించామన్నారు. ఆర్థిక సర్వేపై స్పందించే దమ్ము, ధైర్యం జగన్ రెడ్డి ఉందా? అని ప్రశ్నించారు. జగన్ విధ్వంసకర విధానాలను గమనించిన ప్రజలు వైఎస్సార్?సీపీకి తగిన బుద్ధి చెప్పి ఇంటికి పంపించారన్నారు. ఏమి చేయకుండానే అన్ని చేశామని గొప్పలు చెప్పుకున్నవారి తల రాతలను ప్రజలు తిరగ రాశేసారని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

# పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై తీర్పు ఈ నెల 18కి వాయిదా

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 10:

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఇటీవల పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. ఎన్నికల సమయంలో పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి, సీఐ నారాయణస్వామిపై దాడి కేసుల్లో పోలీసులు పిన్నెల్లిని అదుపులోకి తీసుకున్నారు. పిన్నెల్లి ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

ఈ రెండు కేసుల్లో బెయిల్ కోసం పిన్నెల్లి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మాచర్ల కోర్టు తన బెయిల్ పిటిషన్ తిరస్కరించడంతో ఆయన గుంటూరు నాలుగో అదనపు జిల్లా సెషన్స్ కోర్టును ఆశ్రయించారు. పిన్నెల్లి పిటిషన్లపై నేడు గుంటూరు కోర్టు విచారణ చేపట్టింది. ఈ రెండు కేసుల్లో పోలీసు విచారణ జరుగుతున్నందున... తీర్పును ఈ నెల 18కి వాయిదా వేస్తున్నట్టు న్యాయస్థానం తెలిపింది.

పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా నేడు గుంటూరు కోర్టులో వాదనలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం తరపున పీపీ అశ్విని కుమార్ వాదనలు వినిపించారు. పిన్నెల్లికి నేర చరిత్ర ఉందని, ఈ కేసులో ఇంకా కొందరిని అరెస్ట్ చేయాల్సి ఉందని అశ్విని కుమార్ తెలిపారు.



పిన్నెల్లి పోలీస్ కస్టడీ వివరాలను కూడా న్యాయస్థానానికి అందించారు. పిన్నెల్లి పోలీసు విచారణకు సహకరించడంలేదని వివరించారు. ఈ నేపథ్యంలో, పిన్నెల్లికి బెయిల్ ఇవ్వొద్దని కోరారు.

# గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డులు, పెన్షన్ లు పునరుద్ధరించండి.!

ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 10: గత ప్రభుత్వ హయాంలో తొలగించిన పెన్షన్ లు, రేషన్ కార్డులు పునరుద్ధరించి ఆదుకోవాలంటూ ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ, శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న"ప్రజాదర్బార్ కు" విజ్ఞప్తులు వెల్లువెత్తాయి. 15వ రోజు "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. యువనేతను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. అనారోగ్యంతో బాధపడుతున్నామని.. ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అన్యాక్రాంతమైన తమ భూముల సమస్యలు పరిష్కరించాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి నుంచి విన్నపాలు స్వీకరించిన మంత్రి లోకేష్.. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.

కృష్ణా జిల్లా గుడివాడలో గడ్డం గ్యాంగ్ ఆగడాలకు తీవ్రంగా నష్టపోయానని, సదరు గ్యాంగ్ పై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ముసునూరి హరికృష్ణ మంత్రి లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ సంస్థలో ఎమ్ఎస్ వో గా, ఆపరేటర్ గా పనిచేస్తున్నాను. 2017లో ఏపీ టిడ్కో గృహాలకు ఫైబర్ నెట్ ప్రసారాలు అందించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశించింది. దీంతో సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని రూ.50 లక్షల వ్యయంతో వైరింగ్, సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రసారాలు అందించాను. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. అప్పటి గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అండతో గడ్డం గ్యాంగ్ రంగంలోకి దిగి ఫైబర్ నెట్ సిగ్నల్ వ్యవస్థకు విద్యుత్ ప్రసారం కాకుండా అడ్డుకున్నారు. నన్ను తీవ్రంగా వేధించారు. వైర్లను ధ్వంసం చేసి నష్టపరిచారు. గడ్డం గ్యాంగ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుని, వారి నుంచి రక్షణ కల్పించాలని హరికృష్ణ కోరారు. సదరు విజ్ఞప్తిని పరిశీలించి చర్యలు తీసుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.క్యాన్సర్ తో బాధపడుతున్న తనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం నవులూరుకు చెందిన పుల్లకూర అరుణ లోకేష్ ను



కలిసి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా రేషన్ కార్డు, పెన్షన్ మంజూరు చేయలేదని, ప్రజా ప్రభుత్వంలో వాటిని మంజూరు చేయాలని నవులూరుకు చెందిన ఏఎస్ భ్రమరాంబ కోరారు. గత ప్రభుత్వం తొలగించిన వృద్ధాప్య పెన్షన్ పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన బత్తుల కృష్ణ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తన కుమారుడికి పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన బి.రంగారావు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన కుమార్తె మంచానికి పరిమితమైందని, ఎలాంటి ఆధారం లేదని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన తోకల బాలాజి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం రద్దు చేసిన రేషన్ కార్డు, వితంతు పెన్షన్ పునరుద్ధరించాలని మంగళగిరి కుప్పురావు కాలనీకి చెందిన జి.వెంకట లక్ష్మీ కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన పి.అభికేష్ విజ్ఞప్తి చేశారు. ఎలాంటి ఆధారం లేని తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా ఫిరంగిపురానికి చెందిన సీహెచ్.పల్లవి కోరారు. తన 75 సెంట్ల భూమిని కబ్జా చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, కబ్జాదారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని గుంటూరు జిల్లా తెనాలి మండలం, కొలకలూరుకు చెందిన ముసునూరు నాగేశ్వరరావు కోరారు. మంగళగిరి ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద మూడు దశాబ్దాలుగా నివసిస్తున్న తమకు దారి సమస్య ఉందని, పరిష్కరించాలని ఏపీఎస్పీ విశ్రాంత ఉద్యోగులు లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్టేట్ పోలీస్ అసోసియేషన్ ఎలక్షన్ కాలపరిమితి ముగిసినందున తిరిగి ఎన్నికలు నిర్వహించాలని మంగళగిరి 6వ బెటాలియన్ సిబ్బంది కోరారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బి-ఫార్మసీ అభ్యర్థులకు పోస్టింగ్ లు ఇవ్వకుండా గత ప్రభుత్వం అన్యాయం చేసిందని, తిరిగి ఉద్యోగాలు ఇప్పించాలని బీ-ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ నిరుద్యోగులు కోరారు. సీపీఎస్ విధానం అమలు తేదీ కంటే ముందే నియామకపత్రాలు పొందిన తమకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని 2003 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుళ్లు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

# రిజర్వ్ ఫారెస్ట్ లోకి ఎవరిని అనుమతించవద్దు

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా విజ్ఞప్తి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 10:
మహానంది పరిసర ప్రాంతాలలో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో రిజర్వ్ ఫారెస్ట్ లోకి ప్రజలెవరూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వీడియో వాయిస్ ద్వారా మాట్లాడుతూ మహానంది అటవీ పరిసర ప్రాంతాలలో చిరుత సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు బహిర్భూమికని లేదా వెదురు కర్రల సేకరణకని నిషేధిత అటవీ ప్రాంతంలో సంచరించి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం గిరిజన యువకుడిపై చిరుత లేదా ఇతర జంతువు దాడి చేసిందా అన్న విషయంపై ఫారెస్ట్ అధికారులు వెల్లడించాల్సి ఉందన్నారు. ఈ సంఘటనను దృష్టిలో ఉంచుకొని ప్రజలెవరూ అటవీ ప్రాంతంలోనికి వెళ్ళవద్దన్నారు. ఇందుకు సంబంధించి ఫారెస్ట్, రెవెన్యూ, పంచాయతీ, ఎండోమెంట్ అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశామని... ఇందులో గ్రామ పెద్దలను కూడా భాగస్వాములను చేసి గ్రామసభ నిర్వహించి అందరి సమక్షంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై నిర్ధారిస్తారన్నారు. జిల్లాలో 32 శాతం అడవులు ఉన్నాయని ఇందులో భాగంగానే టైగర్ రిజర్వ్ జోన్ ఉన్నందున పులులు, వన్యప్రాణుల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఒకవైపు ఉందని... అలాగే రిజర్ ఫారెస్ట్ లోకి ప్రవేశించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా మనపై వున్నాయన్నారు. మహానంది దేవస్థానానికి సంబంధించిన పూలు, పండ్లు, ఇతర వేస్ట్ మెటీరియల్ అటవీ ప్రాంతంలో వేయడం కారణంగా కోతులు, కుక్కలు, ఇతర వన్యప్రాణులు ఆహార నిమిత్తం రావడం వల్ల చిరుత సంచరిస్తుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వేస్ట్ మెటీరియల్ను క్లియర్ చేయడంతో పాటు బయోమైనింగ్ చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. గోశాల చుట్టూ గ్రీన్ నెట్ వేశామని దీన్ని మరింత విస్తృత పరచాలని ఫారెస్ట్ అధికారులను సూచించామన్నారు. గ్రీన్ నెట్ వేయడం వల్ల చిరుత సంచారాన్ని నియంత్రించవచ్చన్నారు. రిజర్వు అటవీ ప్రాంతంలోకి ప్రజలు ఎవరూ వెళ్లకుండా పెద్ద పెద్ద బోర్డులు ప్రజలందరికీ కనపడేలా ప్రదర్శించాలని అటవీ అధికారులకు సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. మహానంది దేవస్థానానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారని వచ్చిన భక్తులు కూడా అటవీ ప్రాంతంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులకు ఆదేశించామన్నారు. పులుల సంరక్షణకు అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రజలెవరు రిజర్వ్ అటవీ ప్రాంతంలోకి ఎవరూ వెళ్ళవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# యువతను నాశనం చేసే మత్తు మాదకద్రవ్యాలును అరికట్టాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 10:
ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి జి నాగరాముడు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్న మత్తు మాదకద్రవ్యాలను అరికట్టాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు..

రాష్ట్రంలో అధికారంలో వచ్చినటువంటి ఎన్డీఏ కూటమి యువత బానిసలుగా మత్తు పదార్థాల అలవాటు పడినటువంటి ఈ మత్తు మాదక ద్రవ్యాలను అరికట్టాలి అంటే ఎన్డీఏ కూటమిని గెలిపించండి అంటూ, వాటిని అరికడతామని,అని ఆంధ్రప్రదేశ్ ప్రజలకుహామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.
కానీ ఇంతవరకు వాటిపైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మత్తు పదార్థాలు యతెక్షగా కొనసాగుతూ యువత ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని వారు మండిపడ్డారు.
ఎందుకంటే దానికి కారణం ముఖ్యంగా మన నంద్యాల జిల్లాలో జరిగినటువంటి పగిడాల మండలం ముచ్చుమర్రి గ్రామం లో మైనర్ బాలిక అత్యాచారమే దీనికి ముఖ్య నిదర్శనం అని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి యువకులను యువకుల ప్రాణాలను కాపాడాలని కోరారు,ఇంతవరకు మత్తుకు మాదకద్రవ్యాలకు యువత మాత్రమే బానిసలుగా మారుతున్నారు అనుకుంటే ఇప్పుడు స్కూల్ విద్యార్థలు మైనర్




విద్యార్థులు కూడా గంజాయి, గుట్కా, మత్తు మాదక ద్రవ్యాలకు బానిసలై వారు ఏం చేస్తున్నారో కూడా తెలియక అతి చిన్న వయసులోనే వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారనివారు ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని యువతను విద్యార్థులను ఈ మత్తు బారిన పడకుండా చర్యలు చేపట్టాలని మరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాట పడతామని వారు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను అధిగమించండి.

**-ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలు కల్పించండి.**
**-పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించండి.**
**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, జులై 10:
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఉపాధి హామీ, గ్రామ వార్డు సచివాలయాల పనితీరుపై సమీక్షించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిఎల్డిఓ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో అలసత్వం లేకుండా నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం అధిగమించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని డ్వామా పిడిని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి చేపట్టిన 95 పనుల్లో వేతన సంబంధిత పనులు, మెటీరియల్ కాంపోనెంట్ క్రింద చేపట్టిన పనుల వివరాలను ఇవ్వాలని సూచించారు. దినసరి వేతన కూలి 300 రూపాయలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుండగా... సగటున చెల్లిస్తున్న రోజు కూలి 239 మాత్రమే ఉందని నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయించి సగటున 300 రూపాయలు కూలి మొత్తాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. జూన్ మాసానికి 45 లక్షల పని దినాలకు గాను ఇప్పటివరకు ఇప్పటివరకు 44.82 లక్షల పని దినాలు కల్పించారని మిగిలిన లక్ష్యాన్ని కూడా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న ఫారం ఫాండ్స్ ,ఫీడర్ ఛానల్ పనులు, ఫీల్డ్ ఛానల్ హార్టికల్చర్, ట్రెంచ్ వర్క్స్, బండి ప్లాంటేషన్ తదితర పనులకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకుంటూ సంబంధిత పైళ్లను సర్కులేట్ చేసి పరిపాలన ఉత్తర్వులు పొందాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రాధాన్యతనిచ్చి ఉపాధి హామీ పనులు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2,50,000 మంది ఉపాధి కూలీలు ఉన్నారని అడిగిన వారందరికీ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించి గుర్తించిన 16 రకాల పండ్ల మొక్కలను రైతులు నాటుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరానికి సంబంధించి నాలుగు మండలాలు మినహా మిగిలిన అన్ని మండలాలలో సోషల్ ఆడిట్ జరగాల్సి ఉందని డ్వామా పిడి కలెక్టర్ కు నివేదించారు.
జిల్లాలో 409 గ్రామ సచివాలయాలు, 107 వార్డు సచివాలయాల్లో 4,598 సచివాలయ సిబ్బంది పని చేస్తున్నారని అప్పగించిన పిజిఆర్ఎస్ పనులు పనులు పూర్తి చేయడంతో పాటు బయోమెట్రిక్ అటెండెన్స్ ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎల్డివో ను కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన సర్వీస్ రిక్వెస్ట్ లు బియాండ్ ఎస్ఎల్ఏ కి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# చిన్నారి వాసంతిని హత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 10:
నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా పగడాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన 8 సంవత్సరాల చిన్నారి వాసంతిని ఈనెల 7వ తేదీ అదే గ్రామానికి చెందిన నలుగురు మైనరు బాలురు సినిమాలు. మత్తు పదార్థాల ప్రభావం వల్ల ఊరి చివర కాలవ వద్దకు తీసుకుపోయి అత్యాచారం చేసి ఆ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు చెపుతారని అనుమానంతో వాసంతిని హత్య చేసి నీటి కాలువలో వేయడం దుర్మార్గమని ఇలాంటి దుర్మార్గులని మైనర్ బాలురని కాలం వెళ్లబుచ్చకుండా కఠినంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో పోలీసు అధికారులను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యువత మత్తు పదార్థాలకు బానిసలై ఈమధ్య వస్తున్న సినిమాలలో అసభ్యంగా మహిళలపై ఏలా దాడి. అత్యాచారాలు. చేయాలో తెలిపే రీతిలో సినిమాలు తీస్తున్న నిర్మాతలకు ఎలా కలెక్షన్ పెరిగి రావాలనే రీతిలో తీస్తున్నారని రాష్ట్ర సెన్సార్ అధికారులు కూడా అవినీతికి పాల్పడుతూ నిర్మాతలకు ప్రోత్సహించే రీతిలో ప్రవర్తించడం దుర్మార్గమని అన్నారు.వైఎస్సార్ జగన్ ప్రభుత్వం హయాంలో చిన్నారులు మహిళలు అదృశ్యం అయినారని ప్రభుత్వాధికారులకు తెలిసిన




. మహిళలపై దాడులు. అత్యాచారాలు. నడిరోడ్డులోనే ప్రేమించలేదని అమ్మాయిలను కత్తులతో చంపిన గత ప్రభుత్వ హయాంలోపోలీసు అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మత్తు పదార్థాల వల్ల అలవాటు పడిన యువత మమ్మల్ని ఎవరు పట్టించుకోరని విచ్చల విడిగా మహిళలపై.దాడులు. అత్యాచార్యులు చేస్తున్నారని అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఇలాంటి వారిపై కఠినంగా శిక్షించేందుకు చట్టపరమైన చర్యలు చేపట్టాలనిపై నాయకులు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం వెంటనే స్పందించి మహిళల రక్షణకు కృషి చెయ్యాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 10:
నంద్యాల జిల్లా,పగడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామ వాసి అయిన బాలిక వాసంతి జీవితం ఇంత విషాదంగా మారడం మనస్సును కలచివేసింది అని అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి అనీస పాషా తెలిపారు. ఒక్క మైనర్ బాలికపై జరిగిన ఈ ఉద్దాంతం సమాజం లోని అందరూ సిగ్గు తో తలదించుకోవాల్సిన విషయం ఇది అన్నారు. అభం శుభం తెలియక ఆడుకుంటున్న ఒక్క చిన్నారిని అపహరించి, ఇంతటి దురాగతానికి పాల్పడిన వారిపై ప్రభుత్వం మరియు చట్టం కఠినమైన శిక్ష ను విధించాలని శ్రీమతి అనీస పాషా గారు కోరారు. అలాగే ప్రభుత్వం స్పందించి ఇలాంటి మహిళల మీద జరిగే అరాచకాలకు కఠినమైన శిక్ష ను ప్రవేశపెట్టాలని కోరారు. ఎందుకంటే నేరం చేసేవాడికి ఆడవాళ్ళ మీద అత్యాచారం మరియు హత్య చేయడం చాలా మామూలు విషయంగా మారిపోయాయి. ప్రభుత్వాలు మారుతున్న మహిళల మీద జరిగే అరాచకాలు మాత్రం ఆగడం లేదు. ముఖ్యంగా నంద్యాల జిల్లా లో ఇవి మరి ఎక్కువగా ఉన్నాయి. కాబట్టీ జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి ఇలాంటి నేరాలు పునరావృతం కాకుండా చూడాలని ఐ హెచ్ ఆర్ సి తరుపున కోరుతున్నాను. ప్రభుత్వం స్పందించి,యువత మత్తుకు బానిసై, పెడదారి పట్టి ఇలాంటి అఘాయిత్యాలు చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వాసంతి ఆత్మ కు మరియు వాసంతి తల్లిదండ్రులకు న్యాయం జరిగేలా చూడాలని శ్రీమతి అనీస పాషా కోరారు.

## 5వ తరగతి విద్యార్థి వాసంతిని అత్యాచారం చేసి,హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి




ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 10:నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా పగిడాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన 8 సంవత్సరాల చిన్నారి వాసంతిని ఈనెల 7వ తేదీ అదే గ్రామానికి చెందిన నలుగురు మైనరు బాలురు సినిమాలు. మత్తు పదార్థాల ప్రభావం వల్ల ఊరి చివర కాలవ వద్దకు తీసుకుపోయి అత్యాచారం చేసి ఆ విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు చెపుతారని అనుమానంతో వాసంతిని హత్య చేసి నీటి కాలువలో వేయడం దుర్మార్గమని ఇలాంటి దుర్మార్గులని మైనర్ బాలురని కాలం వెళ్లబుచ్చకుండా కఠినంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్, ధనుంజయ్ లు అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా, నందికొట్కూరు నియోజకవర్గం, పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామానికి చెందిన 5వ తరగతి విద్యార్థినిని అత్యాచారం చేసి, హత్య చేసి కాలువలో పడేసి కిరాతకానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని వారన్నారు. పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండడానికి,ఇటువంటి ఘటనలు చేయాలంటే చేయాలనీ ఆలోచన రాకుండానే ఉండే విధంగా కఠినమైన చర్యలు తీసుకోని, చిన్నారి వాసంతి కుటుంబానికి న్యాయం చేయాలనీ ఏఐఎస్ఎఫ్ గా అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, నాయకులు వెంకట్, చంద్ర, వినోద్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికులకు ఘన స్వాగతం పలికిన మంత్రి ఫరూక్.



ఆంధ్ర ప్రగతి గన్నవరం జూలై 10:
హజ్ యాత్రను ముగించుకొని ఆంధ్రప్రదేశ్ కు తిరిగి వచ్చిన హజ్ యాత్రికులను గన్నవరం ఎయిర్పోర్ట్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ హాజయాత్రికులకు ఎటువంటి కష్టం రాకుండా ఎటువంటి ఆటంకాలు రాకుండా వారికి కావాల్సిన సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు హజ్ యాత్రను ముగించుకొని విజయవంతంగా తిరిగి వచ్చిన హజ్ యాత్రికులకు మంత్రివర్యులు ఫరూక్ ఘనంగా వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని వారికి మా హజ్ యాత్రికుల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ హర్షవర్ధన్ ఐఏఎస్, హజ్ కమిటీ సీఈవో అబ్దుల్ ఖాదర్, టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్, రాష్ట్రాప్రదన కార్యదర్శి ఎండి ఫతుల్లా, ముస్లిం మత పెద్దలు మౌలానా హుస్సేన్, ముఫ్తీ ఫారూఖ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రఫీ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

**-రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించండి. -వైద్య శాఖ అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 10:
వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో వైద్య ఆరోగ్యశాఖ పనితీరుపై ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వర్షాకాలంలో కాలానుగుణ వ్యాధులు విజృంభించే అవకాశం ఉందని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వ్యాధుల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయత్ అధికారులతో సమన్వయం చేసుకొంటూ కలుషిత నీటి సరఫరా, పారిశుద్ధ లోపం లేకుండా సీజనల్ వ్యాధులు అరికట్టాలని ఆమె సూచించారు. రోగులకు డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో డ్యూటీ ప్రకారం డాక్టర్లు కచ్చితంగా అందుబాటులో ఉండి, సమయపాలన పాటించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ



అధికారులు కలెక్టర్ ఆదేశించారు. మూడు నియోజకవర్గాలలో గిరిజన ప్రాంతాలు ఉన్నాయని...ఆ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెలివరీలు జరగాలన్నారు. దీబగుంట్ల, జూపాడు బంగ్లా మండలాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు డెలివరీలకు అనుకూలమైన సౌకర్యాలు లేనందున డెలివరీలు జరగడంలేదని మిగిలిన 50 పీహెచ్సి లలో డెలివరీలు జరుగుతున్నాయని టీఎంహెచ్వో కలెక్టర్ కు నివేదించారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో నిర్దేశిత ప్రకారం క్రమం తప్పకుండా వైద్య సర్వీసులు అందిస్తూ పనితీరు మెరుగుపరుచుకోవాలని వైద్య అధికారులను సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో క్రమం తప్పకుండా వెళ్లి విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించి అవసరమైన మెడిసిన్ సరఫరా చేయాలన్నారు. జిల్లాలోని ఏరియా ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు హాస్టల్ డెవలప్మెంట్ కమిటీ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని ఆమె ఆదేశించారు. 100 శాతం ఆసుపత్రులలోనే డెలివరీలు కావడంతో పాటు వ్యాక్సినేషన్ ప్రోగ్రాం కూడా పక్కాగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం 104,108 వాహనాలు పర్యటించి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు నిత్యం 1200 నుంచి 1400 మంది ఓపి ఉంటున్న నేపథ్యంలో అందుకు అవసరమైన చికిత్సలు నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిజిహెచ్ సూపర్డెంట్ ఆదేశించారు. రేడియాలజిస్టు, సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు, ప్లెట్లేట్ అజిటేటర్ మిషన్ కొరత ఉన్నందువలన డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు సకాలంలో వైద్య సేవలు అందించలేకపోతున్నామని జి జి హెచ్ సూపర్డెంట్ కలెక్టర్ కు నివేదించగా సంబంధిత ప్రతిపాదనలను తనకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చేవారం నుండి తాను అన్ని వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేస్తానని ఎలాంటి లోపాలు వెల్లడైనా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆమె ఆదేశించారు. జిల్లాలోని టీబీ వ్యాధిగ్రస్తులకు సరైన న్యూట్రిషన్ సపోర్ట్ ఇవ్వడంతో పాటు వ్యాధిగ్రస్తులను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులను సూచించారు.
జిల్లాలో 101 ఆరోగ్యశ్రీ హాస్పిటల్లో 67 మంది ఆరోగ్య మిత్రులు ఉన్నారని అదనపు ఆరోగ్య మిత్రల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను కలెక్టర్ ఆదేశించారు. వ్యాధి బారిన పడిన రోగులకు ఆరోగ్యశ్రీ కిందకు తీసుకువచ్చి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోఆర్డినేటర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, జి జి హెచ్ సూపరింటెండెంట్ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులకు కేసులభయం..!

ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 10:
ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ అరెస్ట్‌లు ఉండవచ్చనే భావన కలుగుతోంది. ఆ తరహా వాతావరణ కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పరిస్థితులను చూసినప్పుడు గడచిన ప్రభుత్వ హాయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో తెలుగుదేశంపార్టీకి సబంధించిన నాయకులు పలు రకాల కేసులలో అరెస్టయ్యారు.దేవినేని ఉమా , కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడులతో పాటు మరికొంత మంది తెలుగుదేశంపార్టీకి సంబంధించిన ముఖ్య నాయకులు వివిధ కేసులలో అరెస్టయ్యారు. కొంతమంది జైలు జీవితం కూడా గడిపారు. ఆ మాటకొస్తే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కూడా అరెస్టయ్యారు. జైలులు కొంతకాలం ఉన్నారు.
ఈ నేపథ్యంలో తెలుగుదేశంపార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అదే స్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకుల అరెస్టులు ఉండబోతున్నాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులను కూడా జైలుకు పంపడానికి కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకుంటోంది. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నదని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులలో ఓ రకమైన భయం ఆవరించింది.
అరెస్ట్ అవుతామేమోనన్న భయం నేతలలో కనిపిస్తోంది. అరెస్ట్ నుంచి తప్పించుకోవడానికి ఏం చేయాలన్నదానిపై నిపుణులతో చర్చిస్తున్నారు. తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి జరిగిన సందర్భంగా టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి రామ్ అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంబంధించిన కార్యకర్తలు రెండేళ్ల కిందట టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేశారు. ఆ దాడి ఘటనలకు సంబంధించి గుంటూరు పోలీసులు విచారణ జరుపుతున్నారు.
కోర్టులో విచారణ కూడా జరగబోతున్నది. ఇప్పటికే ఈ ఘటనతో ప్రత్యక్ష ప్రమేయం ఉన్నవారు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నారని వినికిడి. వీళ్లు మాత్రమే కాదు రాష్ట్రంలో మిగతా ప్రాంతాలలో కూడా వైసీసీ నాయకుల అరెస్ట్‌కు సంబంధించి కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో కోర్టును ఆశ్రయించి బెయిల్ తీసుకునే ప్రయత్నం పార్టీకి చెందిన ముఖ్య నేతలు చేస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ వేయంతో ఇతర నాయకులు కూడా ఆ దిశగా వెళు తున్నారు.అధికారం పోయింది. ఇప్పుడు ఎక్కడ దాక్కున్నారో అడ్రస్ లేరు. అది ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా పదుల సంఖ్యలో లీడర్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోతున్నారు. కేసుల భయంతో ఇతర ప్రాంతాలకు వెలుతున్న నేతలు కోర్టుల ద్వారా ఉపశమనం పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లా వైసీపీలో గందరగోళం నెలకొంది.
ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, యువజన విభాగం కోఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చైతన్య ఇలా చెప్పుకుంటే పోతే ఎంతో మంది నేతలు ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వైసీపీ నేతలు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోవడంతో కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పదిహేడు నియోజకవర్గాల్లో వైసిపి నేతలు ఓడిపోయారు. మొట్టమొదటి సారి కూటమి అభ్యర్థుల క్లీన్ స్వీప్ చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్యకర్తలకు ధైర్యం చెప్పి ముందుండి నడిపించాల్సిన నేతలు తలో దిక్కుకు వెళ్లిపోయారు. ఎమ్మెల్యేలు లేకపోతే కనీసం ఎమ్మెల్సీలైనా అండగా ఉంటారనుకుంటే వారు కూడా అందుబాటులో లేకపోవడం కార్యకర్తలను మరింతగా కుంగదీస్తోంది. కేసుల భయంతోనే ముఖ్య నేతలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామష్ణారెడ్డిని అరెస్ట్ చేడయంతోనే ఇతర నేతల్లో ఆందోళన మొదలైంది. పిన్నెల్లి అరెస్టై రిమాండ్ లో ఉన్నా ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి ఎక్కడున్నది ఇంతవరకూ తెలియదు. పిన్నెల్లి బ్రదర్స్ తో పాటు వారి ప్రధాన అనుచరుడు మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్ కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కిషోర్ పై అనేక కేసులున్నాయి. పంచాయితీ ఎన్నికల సమయంలో టిడిపి నేతల కారుపై దాడి చేసిన నిందితుల్లో కిషోర్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. ప్రభుత్వం మారటంతోనే ఆ కేసుల్లో అరెస్ట్ చేస్తారన్న భయంతో వెంకట్రామిరెడ్డి, కిషోర్ ఇద్దరూ కూడా విదేశాలకు వెళ్లిపోయారని అనుకుంటున్నారు.
ఇక కేంద్ర టిడిపి కార్యాలయంపై జరిగిన దాడి కేసు గుంటూరు నేతల్ని వెంటాడుతోంది. దాడుల్లో పాల్గొన్నారంటూ పలువురి కేసు నమోదు చేయడమే కాకుండా ప్రభుత్వం సిట్ కూడా వేసింది. దీంతో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్సీ అప్పి రెడ్డి ప్రస్తుతం అజ్నాతంలో ఉన్నాడు. దాడిలో పాల్గొన్న విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య కూడా ఎక్కడున్నాడో తెలియడం లేదు. ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి చైతన్య గుంటూరులో కనిపించడం లేదు. వీరితో పాటు పలువురు కార్పోరేటర్లు, కార్పోరేటర్ల భర్తలు కూడా గుంటూరు వదిలి వెళ్లిపోయారు. కార్పోరేటర్ రోషన్, గురవయ్యలతోపాటు కార్పోరేటర్లు భర్తులు రమేష్, రాజేష్ లు ప్రస్తుతం అజ్ఞాతంలోనే ఉన్నారు. ఇప్పటికే కార్పోరేటర్ అంచాల వెంకటరెడ్డి టిడిపి కార్యాలయంపై దాడి కేసులో అరెస్ట్ అయ్యారు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వైసిపి నేతలతో పాటు కార్యకర్తల్లోనూ కేసులు భయం వెంటాడుతోంది. అయితే న్యాయ పోరాటం చేయకుండా ఎన్నాళ్లు దాక్కుంటారని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు.

# టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిపై విజిలెన్స్ విచారణ



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 10:
టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిపై పూర్తి స్థాయిలో విజిలెన్స్ విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సమాచార, ప్రజా సంబంధాల శాఖ మాజీ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డిపై కూడా విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ధర్మారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డికి సహకరించిన ఇతర ఉద్యోగులను కూడా విచారించాలని ప్రభుత్వం తన ఆదేశాల్లో పేర్కొంది. ధర్మారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి భారీగా అవినీతికి పాల్పడ్డారని ఫిర్యాదులు వచ్చాయి. ధర్మారెడ్డిపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేయగా... విజయ్ కుమార్ రెడ్డిపై పాత్రికేయ సంఘాలు ఫిర్యాదు చేశాయి. ధర్మారెడ్డి ఇటీవలే ఉద్యోగ విరమణ చేశారు. విజయ్ కుమార్ రెడ్డి ఇటీవలే కేంద్ర సర్వీసుల్లో చేరేందుకు ఢిల్లీ వెళ్లి మళ్లీ వెనక్కి వచ్చారు. టీటీడీని అడ్డంపెట్టుకుని వైసీపీకి విరాళాలు సేకరించారని, బడ్జెట్ తో సంబంధం లేకుండా కాంట్రాక్టులు ఇచ్చారని ధర్మారెడ్డిపై ఆరోపణలు వచ్చాయి.

# నంద్యాల జిల్లాలో బాలికపై మైనర్ల గ్యాంగ్ రేప్.. హత్య



**నంద్యాల** ఆంధ్ర ప్రగతి జులై 10:
పగిడాల మండలం ముచ్చుమర్రిలో దారుణం చోటు చేసుకుంది. గ్రామం కు చెందిన తొమ్మిదేళ్ల మైనర్ బాలిక ఇంటి ముందు ఆడుకుంటూ గత ఆదివారం అదృశ్యమైంది. బాలిక అదృశ్యమైన విషయం గ్రామమంతా దానవంలా వ్యాపించడంతో గత మూడు రోజులుగా పోలీస్ బృందాలు జాగిలంతో గాలిస్తున్నారు. వీరికి స్థానిక ప్రజలు తోడయ్యారు. అయినప్పటికీ బాలి ఆచూకీ కనిపించలేదు. దీంతో మూడు బృందాలుగా రంగంలో దిగిన పోలీసులు తమ జాగిలంతో గాలించిన ఫలితం లేకపోయింది. అయితే మంగళవారం రాత్రి పోలీసులకు అందిన సమాచారం మేరకు అదే గ్రామం చెందిన ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.ఆ తర్వాత తమ దైన స్థాయిలో పోలీసులు విచారణ సాగించడంతో అసలు విషయం బయటకు వచ్చింది. సంబంధిత బాలికను ఇంటి ముందు ఆడుకుంటుండగా తనతో పాటు మరో ఇద్దరు యువకులు బాలికను తీసుకెళ్లినట్లు యువకుడు పోలీసు విచారణలు అంగీకరించినట్లు సమాచారం. ఆ తర్వాత ముగ్గురు యువకులు బాలికపై అత్యాచారం చేసి.. చంపి కృష్ణానదిలో (ముచ్చుమర్రి లిఫ్టు పథకం) పడేసినట్లు పోలీసుల విచారణలో నిందితులు వెల్లడించినట్లు సమాచారం. ఆ తర్వాత ఇద్దరు యువకులను కూడా పోలీసుల అదుపులో తీసుకొని స్టేషన్ కితరలించారు. ప్రస్తుతం చిన్నారి మృతదేహం కోసం ముచ్చుమర్రి లిఫ్ట్ కృష్ణా నదిలో పోలీసులు గాలిస్తున్నారు. మృతదేహం లభ్యమైన అనంతరం వివరాలను పోలీసులు వెల్లడించనున్నారు.

# డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా



ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 10:
విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై తాము నిష్పక్షపాత ధోరణిలో వార్త ప్రచురించామని, కానీ టీడీపీ గూండాలు తమ కార్యాలయంపై దాడి చేశారని డెక్కన్ క్రానికల్ పత్రిక ఆరోపించడం తెలిసిందే. దీనిపై వైసీపీ అధ్యక్షుడు జగన్ స్పందించారు. టీడీపీకి చెందిన వ్యక్తులు పిరికితనంతో డెక్కన్ క్రానికల్ కార్యాలయంపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. గుడ్డిగా టీడీపీకి వత్తాసు పలకుండా నిష్పక్షపాతంతో పనిచేసే మీడియాను అణచివేసేందుకు జరిగిన మరో ప్రయత్నమే ఈ దాడి అని జగన్ అభివర్ణించారు. కొత్త ప్రభుత్వ హయాంలో ఏపీలో ప్రజాస్వామ్యం పదేపదే ఉల్లంఘనలకు గురవుతోందని... ఏపీ ముఖ్యమంత్రి దీనికి కచ్చితంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని జగన్ పేర్కొన్నారు.